విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 4, మే 2024

నిరుద్యోగులను మోసగించిన జగన్, మోదీలను ఓడిద్దాం..

అనంతపురం అసెంబ్లీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్

ఘనంగా ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం : అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని 9 ఏళ్లుగా యువతను మోసం చేస్తున్న నరేంద్ర మోదీని అతనితో ఉన్న తొత్తు పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మాజీ రాష్ట్ర నాయకులు అనంతపురం అసెంబ్లీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్ శుక్ర వారం స్థానిక సుగుదేవ్‌నగర్ తపోవనం 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్‌కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సిపిఐ అసెంబ్లీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి సీ.జాఫర్ మాట్లాడుతూ... ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని, నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానని యువతను, ప్రజలను ప్రధాని మోదీ మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, బీఎస్ఎన్ఎల్, బొగ్గు, పోర్ట్స్ మానయానం, విశాఖపట్నం స్టీల్ తదితర పరిశ్రమలను కార్పొరేట్లకు దారాదత్తం చేయడం ద్వారా దేశ సంపదను అంబానీ, అదానీకి దోచిపెట్టారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో నరేంద్ర మోదీని, అతనితో అంట కాగుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ తీసుకు వస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల ఆలోచన చేయకుండా నిరుద్యోగు లను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సీఎం జగన్ ఆంధ్ర ప్రదేశ్ను కార్పొరేట్ వ్యక్తులకు, బ్యాంకులకు తనఖా పెట్టారని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయం లో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 35 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని, మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నమ్మ బలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మెగా డీఎస్సీ అంటూ అభ్యర్థులను దగా చేశారన్నారు. ఈ ఎన్నికల్లో నిరుద్యోగులు జగన్ అతని పార్టీ వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే మార్గంగా నిరంతరం ప్రజల్లో ఉండే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, సహాయ కార్యదర్శి రాకెట్ల, సహాయ కార్యదర్శి నగర అధ్యక్షుడు శ్రీనివాసులు బి.కేస్ మండల నాయకులు చాంద్ బాషా, రాజశేఖర్,నగర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, షకీల్, ఆనంద్, మాజీ ఏఐవైఎఫ్ నాయకులు సుక దేవనగర్ శాఖ జిలాన్, నవ యుగ కార్యదర్శి రాజు, జాఫర్, పిరా నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని బలపరచండి

▸ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ..

విశాలాంధ్ర–తాడిపత్రి : పట్టణంలోని రైల్వే స్టేషన్‌లక్ష శుక్రవారం సీపీఐ పట్టణ కార్యదర్శి చిరం జీవి యాదవ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు స్వాగతం పలికారు. అనంతరం రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ జాఫర్‌ను, సీపీఐ, సీపీఎం ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వజ్జల మల్లికార్జున ఎన్నికల ప్రచారం, బైక్ ర్యాలీ రోడ్‌షో కార్యక్రమానికి హాజరు నిమిత్తం అనంతపురానికి వెళ్తున్నట్లు చెప్పారు దేశం బాగుపడాలంటే బీజేపీని తరిమికొట్టాలన్నారు. ఎందుకంటే బీజేపీ ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నదన్నారు. ప్రజల సంపదంతా ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందన్నారు. అంతేకాకుండా గుజరాత్ రాష్ట్రాన్ని మోడీ అభివృద్ధి చేస్తూ మిగతా రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నాడని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్య ర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజ నేయులు, ఏఐటీయూసీ రమణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలి

దేశంలో పౌరులందరికీ సమాన విద్య అందించాలి

జెండా ఆవిష్కరణలో ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని భారత్ ఐటిఐ ఎదురుగా శుక్రవారం ఘనంగా జెండా ఆవిష్కరణ చేసి జరుపుకున్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కోట్రేష్ మాట్లాడుతూ 1959 మే 3న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందన్నారు. నిరుద్యోగుల పక్షాన, విద్యా, వైద్యం, ఉపాధి, సమాన హక్కుల కోసం పోరాటం చేస్తున్నదన్నారు. నేటి యువత జాతీయ సమగ్రత కోసం పాటుపడాలని, మతతత్వ విద్వేషాలు రూపుమాపాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాది హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తున్నదని అన్నారు. నేటి పాలకులు స్వార్థ రాజకీయాల కోసం యువతను చెడు మార్గంలో పయనించేలా చేస్తున్నారని, సమాజ బాధ్యతను నేర్పకుండా, సమాజ అభివృద్ధి సాధించదన్నారు. ఈ తరుణం లోనే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్తంగా పౌరులందరికీ సమాన విద్య అందించాలని, వైద్యం అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జాతీయ ఉపాధి చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని, నిర్దిష్టమైన ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్, ఏవైఎఫ్ నాయకులు దినకర్ తేజ, మాధవ్, రాంతుల్లా, విజయ్, సురేష్, మల్లికార్జున, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టర్, ఎన్నికల అధికారి వినోద్ వి.కుమార్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. సప్లమెంటరీ బ్యాలెట్ యూనిట్‌లకు సంబంధించి 2,350 బ్యాలెట్ యూనిట్ ల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈఎంఎస్2.0 సాఫ్ట్ వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, నోడల్ అధికారి నరసింహారావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లైన తెలుగుదేశం పార్టీ ప్రతినిధి పవన్ కుమార్, ఆప్ ప్రతినిధి మసూద్ వలీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్.ఇమామ్ వలీ, బహుజన సమాజ్ పార్టీ నుంచి హేమ సుందర రాజు, సమాజ్వాది పార్టీ షేక్ నిజాం, స్వతంత్ర అభ్యర్థులు చౌడేశ్వరి, కేతిరెడ్డి రఘు నాథరెడ్డి, రమణారెడ్డి, బీఎస్పీ ప్రతినిధి దుర్గేష్, బీజేపీ పతినిధి శ్యాంసుందర్, వైసీపీ ప్రతినిధి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

–తోపుదుర్తి శైలజా రెడ్డి

ప్రచారం చేస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

విశాలాంధ్ర–రాప్తాడు: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి పార్టీకి ఓటు వేసి ఆదరించాలని తోపుదుర్తి శైలజా రెడ్డి కోరారు. శుక్రవారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో మండల నాయకులు, స్థానిక నాయకులు, మహిళాలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధికి సంబందించిన కర పత్రాలను ప్రజలకు అందించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తు వారి బాగోగులు గురించి ఆలోచించే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకోవాలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో రైతులు, ప్రజలు ఎంత ఇబ్బందిపడ్డారో ఒకసారి ఆలోచన చేసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే ఎంత మంది వద్దకు వెళ్ళేవారో గుర్తు చేసుకోవాలన్నారు. వైఎస్ జగన్ సిఎం అయిన తరువాత పార్టీలకు, మతలాలకు, కులలాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మారోమారు ముఖ్యమంత్రి చేసుకుంటేనే పేద ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారన్నారు. ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అవ్వా తాతల అవస్థలు అంతా ఇంతా కాదు...

విశాలాంధ్ర–శింగనమల : మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో అవ్వతాతల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వం నుండి పెన్షన్ పొందే లబ్ధిదారులందరూ దాదాపు ముసలి వారే, కొందరు నడవలేని స్థితిలో తిప్పలుపడుతూ పింఛన్ తీసుకోవడం కోసం ఎండలో అల్లాడుతున్నారు. ముప్పు తిప్పలుపడి బ్యాంకుకు వస్తే, కాస్తో కూస్తో బ్యాంకులో అప్పులుంటే పింఛన్ మొత్తం బ్యాంక్ అధికారులు అప్పులకు జమ చేసుకుంటున్నారని, ఎవరు కూడు పెట్టని సమయంలో మేము ఏ విధంగా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరి ముసలోళ్ళకి పింఛన్ బ్యాంకులో జమయ్యాయని అధికారులు చెబుతున్నారు.. కానీ ఏ బ్యాంకులో జమ అయ్యాయని, క్లియర్‌గా చెప్పడం లేదని పింఛన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్ అందజేసినా రెండు మూడు రోజుల్లో అయిపోయేవని ముసలోళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా బాధలు, గుర్తించి ఇంటి వద్దకే పింఛన్ అందజేయాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

జగన్‌తోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కేవలం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని టీసీసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బేలోడు రామంజినేయులు, మాజీ జెడ్పీటీసీ గోవిందప్ప, కలుగోడు రామంజినేయులు, గుమ్మగట్ట రాజు, బీటీపీ మర్రిస్వామి, పులకుర్తి గ్రామం ఎస్సీ కాలనీలో వారు పర్యటిస్తూ జోరుగా ప్రచారం నిర్వహిం చారు. దళిత సోదరులతో కలిసి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే రాయదుర్గంలో మెట్టు గోవింద రెడ్డినీ, అనంతపురం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి శ్రీ మాలగుండ్ల శంకరనారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 2014 ఎన్నికల్లో మాదిరిగా మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి సాధ్యం కాని హామీలను ఇస్తూ పొరపాటున కూడా చంద్రబాబుకి ఓటువేస్తే పథకాలు అన్ని ఆగిపోయి మనకు మనేమే మోసం అవుతామని చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం అని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరమేష్, ఓబులేసు, భీమ, మంజు, నింగప్ప, కాడప్ప తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతను గెలిపిద్దాం..

అభివృద్ధికి అడుగులు వేద్దాం ..ధర్మవరపు ధనలక్ష్మి

విశాలాంధ్ర–రాప్తాడు : నియోజక వర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే మాజీ మంత్రి పరిటాల సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబును సీఎంను చేద్దామని మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళీ, ఆయన సతీమణి ధర్మవరపు ధనలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం రాప్తాడు మండల కేంద్రంలో మాజీ మంత్రి పరిటాల సునీతకు మద్దతుగా వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలు, ఎన్డీఏ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మండలంలో వైసీపీ నాయకులు దౌర్జన్యాలతో అటవిక పాలన సాగించాయన్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడు మండలాన్ని పూర్తిగా విస్మరించి అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని... ప్రజలు ఎవరికి ఓటు వేయాలన్న దానిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ మళ్లీ గెలవాలని.. గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ పాలనతో ప్రజలు విసిగిపోయారని.. టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాల్, మహిళా అధ్యక్షురాలు స్వర్ణక్క, సాకే సావిత్రి, అశ్విని, రోజమ్మ, నాగసీల, సాకే నాగమణి, తలారి నారాయణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8న ఏపీ ఈసెట్ పరీక్ష...

ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి నిరాకరణ

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ -2024 పరీక్షకు మొత్తం 37,767 దరఖాస్తులు వచ్చాయని చైర్మెన్, ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు,కన్వీనర్ ఆచార్య పి.ఆర్. భానుమూర్తి తెలిపారు. ఈనెల 8న పరీక్ష జరగనున్నదని మొత్తం 95 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో హైదరాబాద్‌లో2 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 7.30 గంటల నుండే (ఉదయపు సెషన్ అయిన 9.00 గం,, నుండి 12.00 గం,, పరీక్షకు) అలాగే మధ్యాహ్నం 1.30 నుండి (మధ్యాహ్నపు సెషన్ 2.30 నుండి 5.30 గం,, పరీక్షకు) అనుమతింపబడతారు. ఒక నిమిషం అలస్య మైనా అభ్యర్థులు పరీక్షా హాలులోకి అనుమతిని నిరాకరిస్తున్నట్లు తెలిపారు.

మూకుమ్మడిగా వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : మండలంలోని ఎం.హనుమాపురం గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న కళ్యాణ్, టి.హనుమంత్, ఈ.కవిత, వై.వనజ, చంద్రశేఖర్, పి.దాదావలిలు గ్రామ వాలంటీర్లు వైకాపా నాయకుడు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాజీనామాలు చేసి ఎంపీడీవో జి.రఘునాథ్‌కి రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న కోసం పనిచేసి మళ్లీ ఆయన్ను ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మెట్టు గోవింద రెడ్డిని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

తాడు తెగిన గాలిపటంలా చంద్రబాబు మేనిఫెస్టో

ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర–శింగనమల : గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామంలో శుక్ర వారం ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాం జనేయులు టీడీపీ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచిం చారు. వైసీపీ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఎన్నికల ప్రచారంలో వైసీపీ అనంతపురం పార్లమెంటు అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ,, శింగనమల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారుల ఆలూరు సాంబశివరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ నారాయణ రెడ్డి, పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటగా కనంపల్లి శ్రీ నల్లలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ పార్టీ ఎన్నికలలో గెలుపొంది రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, అనంతపురం ఎంపీగా మాలగుండ్ల శంకర్ నారాయణ గెలుపొందడంతో పాటు శింగనమల నియోజవర్గ ఎమ్మెల్యేగా వీరాంజనేయులు విజయకేతనం ఎగుర వేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ఇచ్చే హామీలను ప్రజలు నమ్మరని గతంలో రాష్ట్ర ప్రజలని, రైతులను మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలియజేశారు. రైతు రుణమాఫీ అంటూ గతంలో చెప్పిన చంద్రబాబు ఎక్కడైనా రుణమాఫీ చేశాడా అని ప్రశ్నించారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మహిళలకు హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ఆ పార్టీలకు ఓటు వేసి ప్రజలు మోసపోరాదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడంతో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రైతన్నలకు 'ఉచిత గొడుగులు పంపిణీ'

విశాలాంధ్ర–ఉరవకొండ: తీవ్రమైన ఎండలో కూడా వ్యవసాయం చేస్తూ పౌర సమా జానికి ఆహారాన్ని అందించే రైతన్నలకు అభయ ఫౌండేషన్ సహకారంతో జై కిసాన్ ఫౌండేషన్ నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో పొలాల్లో ఎండకు, వానకు పని చేస్తున్న రైతన్నలకు శుక్రవారం పొలానికి వెళ్లి ఉచితంగా గొడుగులను అందజేశారు. మండుటెండలో (ఉష్ణోగ్రత 45 డిగ్రీలు) కరివేపాకు, బొప్పాయి సాగు చేస్తున్న అభ్యుదయ రైతు మల్లికార్జునకు జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధి సుందరిష్ ఉచితంగా గొడుగును అందించారు.

ఉపాధి కూలీలు వడదెబ్బపై అవగాహన కల్గి ఉండాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలం వ్యాసపురం గ్రామ సమీపం లో ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.నాగ రంగయ్య, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వడదెబ్బ గురించి అవగాహన కలిగించారు. ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదని అలా తిరిగిన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని వివరించారు. నేరుగా ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వలన శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోవడం శరీరం నిర్జలీకరణ కు గురై వడదెబ్బ తగులుతుందని అధికజ్వరం తలనొప్పి మగతగా ఉండడం అధిక దాహం వేయడం తూలుతూగా నడవడం లాంటి లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వడదెబ్బగా భావించి వెంటనే నీడపాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి వాళ్లంతా తడుగుడ్డతో తుడుస్తూ తాగగలిగితే నీరు లేదా ఓ ఆర్ ఎస్ ద్రావణం త్రపుతూ వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వేసవిలో బయట తిరిగేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లాలని కాలికి చెప్పులు ధరించాలని తలకు టోపి లేదా రుమాలు ధరించాలని సూచించారు. నల్లటి దుస్తులు ధరించరాదని తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని, మద్యపానం ధూమపానం చేయరాదని మసాలా తిండి జోలికి వెళ్లరాదని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శేఖర్, వైద్య సిబ్బంది సలీమా బేగం, భగవాన్ దాస్ పాల్గొన్నారు.

నేటి నుండి పీజీ పరీక్షలు ...

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు శనివారం ప్రారంభం కానున్నాయి అని విభాగపు సంచాలకులు ఆచార్య జివి రమణ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశా లలో పరీక్షలు జరగనున్నాయి.

దివీస్ కంపెనీకి ఓటీపీఆర్ఐ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపిఆర్ఐ కళాశాలలో బీఫార్మసీ, ఫార్మసీ, దివీస్ లేబరేటరీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 67 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ విద్యార్థులను డైరెక్టర్, నియామకాల కోఆర్డినేటర్ మహేష్, పవన్‌కుమార్ అభినందించారు.

జేసీ కుటుంబంతోనే పట్టణాభివృద్ధి

అస్మిత్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని ఓంశాంతి నగర్‌లో శుక్రవారం జెసి. పవన్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికి ప్రచారం చేస్తూ జెసి.అస్మిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాల నుండి తాడిపత్రి ప్రజలు జెసి కుటుంబాన్ని ఆదరించారన్నారు. దీనికి కృతజ్ఞతగా తాము అధికారంలో ఉన్నప్పుడు పట్టణంలో కొత్తకూరగాయల మార్కెట్, కొత్త మున్సిపల్ ఆఫీస్, ఫంక్షన్ హాలు, సువిశాలమైన రోడ్లు, పట్టణంలో భూగర్భ డ్రైనేజీ, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించామన్నారు. దేశంలో ఏ మున్సిపాలిటీకి లేనివిధంగా దాదాపు 300 ఎకరాల భూమిని మున్సిపాలిటీ ఆస్తిగా సమకూర్చి పెట్టామన్నారు. కావున రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి.అస్మిత్ రెడ్డికి ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 4, మే 2024

కాంగ్రెస్‌తోనే సాదర కులస్తుల అభివృద్ధి

సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి

విశాలాంధ్ర-రొళ్ల: గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సాదర కులస్తులను జనరల్ కేటగిరి నుంచి బీసీ కులంలోకి చేర్పించామని, కేంద్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ నుంచి ఓబీసీలోకి చేర్చడానికి కృషి చేస్తామని సీడబ్ల్యూసీ సభ్యుడు డాక్టర్. నీలకంఠాపురం రఘువీరారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కాకి గ్రామంలో మల్లేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నియోజక వర్గంలోని ఐదు మండలాల సాదర కులస్తులతో రఘువీరారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదర కులస్తుల స్థితిగతులను అధ్యయనం చేసి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా 2008లో ఓసిగా వున్నా వారిని బీసీ-డి కేటగిరిలోకి చేర్చడం జరిగిం దన్నారు. జనరల్ కేటగిరి లో వున్నా సాదర కులస్థులకు జనరల్ కేటగిరి లో కేవలం రెండు మూడు పదవులు ఉద్యోగాలు అందేవని బీసీ కేటగిరి లోకి చేర్చాక రాజకీయంగా పదుల సంఖ్యలో పదవులు ఉద్యోగాలు వచ్చాయాన్నారు. ఓబిసిలోకి చేర్చితే జాతీయ స్థాయిలో ఉద్యోగాలు వస్తాయాన్నారు. మడక శిర నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా సుధాకర్‌ను గెలిపిస్తే మాత్రం అది సాధ్యమౌతుం దన్నారు లేకపోతే సాధ్యం కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం రఘువీరారెడ్డి కృషి వల్లే అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు అనంతరం సాదర కులస్తులు రఘువీరారెడ్డికి సుధాకర్ గారిని పూలమాల వేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సాదర కులస్తులు కాకి తిమ్మేగౌడు రంగారెడ్డి, జగన్నాథ్, శ్రీనివాస్‌రెడ్డి, డి.ఆర్ జ్యోతి, శివరం పుట్టరెడ్డి, అవినకుంట, సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ సమ న్యాయం చేస్తు, అభివృద్ధి బాటలో ముందుకు వెళతామని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ తెలిపారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని ఇందిరా నగర్, పిఆర్‌టి, గాంధీనగర్, ఎస్సీ కాలనీ, మాధవ్ నగర్, శివానగర్, కేశవ్ నగర్‌లలో ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్లో కూడా కచ్చితంగా అభివృద్ధి బాటలో నడపాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఆశీస్సులు అందించి, అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.. కర్ణాటక, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ కు రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు తప్పక అందజేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తప్పక అమలు చేసి తీరుతామని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఏఏ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్, యూసీసీ చట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ, రూ.2 లక్షల వరకు, రైతు పెట్టు బడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం 400 రూపాయల వేతనం, వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారంటీతో తదితర పథకాలను వెనువెంటనే అమలు చేస్తామని చేనేత వ్యాపారులు కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు చేస్తామని, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ ఇస్తామని, చేనేత ప్రాంతాలలో ప్రభుత్వ సహకారంతో ముడి సరుకు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ఆంధ్ర సిల్క్ బోర్డును కూడా ఏర్పాటు చేస్తామని ఆత్మహత్యలు చేసుకున్న నేతలను తగిన ఆర్థిక సహాయంతో ఆదుకుంటామని తెలిపారు. ఓటుతోనే రాజ్యాంగాన్ని రక్షించుకోవా లని, అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేది కేవలం ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీ నేనని, గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఎంతో కృషి చేసిందని నియోజక వర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుతానని ఇండియా కూటమితోనే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేకూర్చు తుందని, ఈనెల 13న పోలింగ్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి మధు, జేవి రమణ, వెంకట స్వామి, రవికుమార్ వెంకటనారాయణ, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్.హెచ్ భాష, మారుతి, నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాహీర్, నారాయణస్వామి, మునఫ్, జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మన్సూర్ పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణం లోని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిలకం మధు సూదన్ రెడ్డి స్వగృహంలో జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు వచ్చి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గంలో పనిచేసిన 29వ డిఎల్ఆర్ కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ ముస్లిం మైనారిటీ సోదరుడు సరితాల దస్తగిరితో పాటు పలువురు జనసేన పార్టీలో చేరారు. చిలకం మధుసూదన్‌రెడ్డి పార్టీ కండువాగప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, పట్టణ ప్రజల సమస్యల పట్ల పోరాటాలకు సిద్ధం కావాలని, భవి ష్యత్తులో అందరికీ అండగా ఉంటానని తెలిపారు. ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షాదీ మార్ కట్టించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, నాయకులు అడ్డగిరి శ్యాం కుమార్, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

ముస్లింలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆత్మీయ పలకరింపు..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని మదీనా మసీదులో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ముస్లిం సోదరులతో ఆత్మీయ పలకరింపులు నిర్వహించారు. అనంతరం ముస్లింల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి ముస్లిం మత పెద్దలతో కలిసి నమాజ్ కూడా చేశారు. అనంతరం బయటకు రాగానే ప్రతి ముస్లిం సోదరుడికి ఈద్ ముబారక్ చెపుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైసీపీలో చేరిక.. పట్టణంలోని టీడీపీ నాయకుడు బీసీ సామాజిక వర్గంలో పట్టున్న గడ్డం కుల్లాయప్ప, బడిగింజల రమణ, అక్బర్ ఆటో భాష వారి అనుచరులు కలిసి వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. గడ్డం కుల్లాయప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చూసి తాను పార్టీలో చేరానని, నియోజకవర్గ అభివృద్ధి చాలా జరిగిందని, మున్ముందు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించారని, ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ పేరిటన ప్రజల సమస్యలను నేరుగా అడిగి పరిష్కరించుటలో వారికి వారే సాటి అని తెలిపారు. కేతిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాసులు, కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్, నీలూరి ప్రకాష్ పాల్గొన్నారు.

ఈరలక్కప్పను గెలిపించాలి....

విశాలాంధ్ర-అగళి : మడకశిర నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని మండల నాయకులు శుక్రవారం కోమరెపల్లి, గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కొమరేపల్లి, కదిరేపల్లి కరిదాసనపల్లి, గొల్ల హట్టి తదితర గ్రామాల్లో వైసీపీ నాయకులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి అమలు పరచారన్నారు కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు, మండల ఉపాధ్యక్షుడు గాయత్రి హేమంత్ రాజ్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు లింగమ్మ బసవరాజు, సర్పంచ్ సుజాత రామన్న, ఉప సర్పంచ్ రాజప్ప, కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే ముస్లింలకు న్యాయం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ టీడీపీ కార్యాలయంలో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ ముస్లింలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ముస్లింలకు మేలు జరిగింది టీడీపీ హయాంలోనే అని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను వేధింపులకు గురిచేశారని, ముస్లింలకు టీడీపీ హయాంలో ఇచ్చిన పథకాలను కూడా నిలిపివేశారని గుర్తుంచుకోవాలన్నారు. ముస్లింలకు న్యాయం జరగాలి అంటే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీపై ముస్లింలలో కోపం ఉందని.. ఈ ప్రభుత్వ హయాంలో వారికి ఎటువంటి లబ్ధి చేకూరలేదన్నారు. ముస్లిం యువతులు పెళ్లి చేసుకుంటే దుల్హాన్ పథకం కింద లక్ష రూపాయలు ఇస్తాను అని చెప్పి మూడున్నర ఏళ్ల తర్వాత అనేక ఆంక్షలు పెట్టి ఇప్పుడు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ హయాంలో ఇచ్చిన పథకాలను పునరిద్ధరిస్తామన్నారు. పెనుకొండలో ముస్లింల కోసం గత 4 సంవత్సరాలు రంజాన్ తోఫా అందించానని, ఈసారి ఎలక్షన్ కోడ్ ఉండడం వల్ల ఇవ్వడం కుదరలేదని అన్నారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చిన నేను అండగా ఉంటా అన్నారు. ఎమ్మెల్యే సవితమ్మను, ఎంపీగా పార్థసారథిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చేసుకుందామని తెలిపారు.

అఖిల్‌కుమార్ అంజన్ మృతి తీరనిలోటు

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ

విశాలాంధ్ర-ధర్మవరం: ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ మృతి పట్ల ధర్మవరం సీఐటీయూ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ, జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, ఎస్హెచ్ భాష సీనియర్ నాయకులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, రవికుమార్, రమణ, పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి పొలాల లక్ష్మీ నారాయణ, చేనేత సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, సీపీఎం నాయకులు ఆదినారా యణ, చెన్నంపల్లి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం నాయకులు తదితరులు సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జైవి రమణ పెద్దన్న మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతుల పక్షాన నిలబడి వారికే అనేక హక్కులను సాధించిన ఘనత అతుల్‌కుమార్ అంజన్‌కు దక్కిందని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నెలల చట్టాల రద్దుకై దాదాపు 13 నెలలపాటు పోరాటాలు నిర్వహించడం జరిగిందని, స్వామి నాథన్ కమిషన్ సిఫార్సు కమిటీలో అఖిల్ కుమార్ అంజన్ సభ్యుడుగా ఉంటూ రైతులకు అవసరమైన విధానాలు అమలు చేయాలని పోరాటం చేసిన మహావ్యక్తి అన్నారు. ఆయన మృతి రైతులకు సీపీఐ, సీపీఎంకు తీరని లోటు అని తెలిపారు.

రైతు సమస్యల పోరాటయోధుడు..

విశాలాంధ్ర-తనకల్లు: రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ హఠాన్మరణం చెందిన కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ 70 జాతీయ రైతు లోకానికి తీరని లోటని సీపీఐ నాయ కులు పేర్కొన్నారు. శుక్ర వారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్నోలో స్టూడెంట్ యూనియన్ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేసిన అతుల్ అంజాన్ 1977లో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాల రద్దుకై దాదాపు 13 నెలల పాటు పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించారన్నారు. స్వామినాథన్ సిఫారసు కమిటీలో సభ్యుడిగా ఉంటూ రైతుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, కరీముల్లా, శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయల మరాఠీ..

ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచాడు .. లక్ష్మీ పార్వతి

విశాలాంధ్ర-గోరంట్ల: టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాయల మరాఠీ, సొంత మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి టీడీపీని లాక్కున్న మోసగాడు చంద్రబాబు అంటూ వైసీపీ మహిళ నాయకురాలు లక్ష్మీ పార్వతి ధ్వజమెత్తారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్‌తో కలిసి లక్ష్మి పార్వతి విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 40 ఏళ్ళు రాజకీయ జీవితంలో అన్ని మోసాలు, వెన్నుపోట్లు ప్రజలను వంచన చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును ఆయన కూటమిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాలంటీర్లతో ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దక్కుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు అమ్మఒడి విద్యా దీవెన, మహిళలకు వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ అభయ హస్తం, మరోపక్క అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, నిరుపేదలకు జగనన్నా పక్క గృహాలు, రైతులకు రైతు భరోసా, కార్మికుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 కు 175 సీట్లు వైఎస్ఆర్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్ బాగా చదువుకున్న గొప్పవ్యక్తి మంచి మనస్సు ఉషశ్రీని రాబోయే ఎన్నికల్లో పెనుగొండ నియోజక వర్గం ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉషశ్రీ చరణ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, రామలింగారెడ్డి, రఘురామిరెడ్డి హరినాధ్‌రెడ్డి, మేదర్ శంకర్, సచివాలయాల కన్వీనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి ఏదీ ?

వైసీపీ ఎమ్మెల్యేను ప్రశ్నించిన పల్లె సింధూర

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూర

విశాలాంధ్ర-పుట్టపర్తి : మీ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలనీ పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఆమె ప్రశాంతి గ్రామ్ కాలనీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టారు. పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తి లో అరాచక పాలన సాగుతోందన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో మురుగునీరు ఏరులై పారుతోందనీ కనీసం వాటిని నిర్మూలనకు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం ఎంతో మంది దేశ విదేశాల పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారు. కనీసం వైసీపీ ప్రభుత్వం కానీ ఈ ఎమ్మెల్యే అభివృద్ధి చేయాలనే ధ్యాస కంటే స్వంత లాభ కోసం అయన పరితపిస్తూన్నారు. పల్లె అంటే పుట్టపర్తి అంటే పల్లె అని బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీకి కాలం చెల్లిందని టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పుట్టపర్తి గడ్డపై జెండా ఎగరడం అంతే ఖాయం అన్నారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, పార్లమెం ట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి...

- సినీనటి నమిత..

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను బలపరుస్తూ, ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ధర్మవరం అభివృద్ధి బాటలో నడుస్తుందని సినీనటి నమిత తెలిపారు. ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్కు మద్దతుగా ధర్మవరంలో కొత్తపేట సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహం నుంచి గుట్ట కిందపల్లి, తారకరామాపురం, రాంనగర్, లక్ష్మీ నగర్, రైల్వే కాలనీ, తదితర కూడలిలో వారు రోడ్ షో నిర్వహించి ప్రసంగించారు. ఈ రోడ్ షోకు తండోపతండాలుగా ప్రజలు వచ్చారు. వారందరికీ నమస్కారాలు తెలియజేస్తూ ఎన్డీఏ అభ్యర్థి గుర్తు కమలం పువ్వును చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న దందాలు అక్రమాలకు ఫుల్‌స్టాప్ పెట్టే నాయకుడు సత్యకుమార్ యాదవ్ అని తెలిపారు. అన్నివర్గాల వారికి సమన్యాయం చేయడమే ఎన్డీఏ లక్ష్యమని తెలిపారు. కుట్రలకు కుతంత్రాలకు ప్రజలు ముగింపు పలకాలని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవును నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు అందజేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపు నిచ్చారు.

ఈ రోడ్ షోలో ప్రజల నుండి విశేష స్పందన రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తొలుత కొత్తపేటలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించి, రోడ్‌షో నిర్వహించారు. డప్పులు, వాయిద్యాలు నడుమ, టపాసులు పేలుస్తూ బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున సినీనటి నమితకు స్వాగతం పలికారు. సినీ నటి నమిత రోడ్ షోతో జనసేన టీడీపీ, బీజేపీ, నాయకులకు కార్యకర్తలకు కొత్త ఉత్సాహం నింపారు. వచ్చిన ఒక నెలలోపే ఎంతోమంది ప్రచారాలకు రావడం పట్ల నాయకుల్లో కూడా కొత్త ఉత్తేజం కనిపిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన టీడీపీ, జిల్లా, స్థానిక నాయకులు వార్డు ఇన్‌చార్జిలు సీనియర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వరుణ జపం వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలోని చేనేతపల్లి మండలం సి.ఆమిదాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ సమేత దేవాలయంలో వరుణ జపమును ఉభయ దాతలు ప్రభాకర్, నాగమణి, భక్తాదుల నడుమ అర్చకులు నిర్వహించారు. వరుణ జపం వేడుకలు రెండు రోజులు పాటు జరిగాయని, తిరుమల తిరుపతి దేవస్థానం పురాణ పండిట్ గజ్జల వేణుగోపాల్ వరుణ జపం గురించి వివరించారని తెలిపారు. గ్రామాల్లో ఎండ వేడిమికి తాళలేక పంటలు పండడానికి ఇలాంటి వరుణ జపాలు నిర్వహిస్తే భగవంతుని కటాక్షం లభించి వర్షాలు కురుస్తాయని తెలిపారు. అనంతరం అన్నదానంతో కార్యక్రమం ముగిసింది.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి...

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఒక్కరూ సేవా భవాని అరవర్చుకొని మానవతా విలువలు పెంపొందించేలా కృషి చేయాలని శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ సేవా కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు దాసరి తుల సమ్మ వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. గర్భిణీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ ఇప్పటికే శ్రీ సత్యసాయి సేవా సమితి వారు దేశవ్యాప్తంగా ఎన్నో సేవలను కొనసాగిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయమని, నేడు భోజన పంపిణీ చేయడం రోగులకు వరంగా మారిందని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, రోగులు తరఫున సత్యసాయి సేవ సమితి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

విజయవంతమైన దళిత సమ్మేళనం సభ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సిఎన్బి ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథి ఎన్‌డిఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి జనసేన నాయకులు చిలక మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో దళిత సమ్మేళనం సభ విజయవంతంగా ముగిసింది. సభ అధ్యక్షుడిగా గుడిసె దేవానంద్ వ్యవహరించారు. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. దళితులకు న్యాయం జరగాలంటే ఎన్‌డిఏ కూటమి రావాలని, దళితులందరూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి పాలన రాక్షస పాలనగా మారిందని, రాష్ట్ర ప్రజలందరూ కూడా మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. ఈ దళితుల సమ్మేళనం సభకు వందలాదిమంది పాల్గొనడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఇంచార్జ్ శాంత కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివశంకర్ మాజీ జెడ్పిటిసి రామాంజి నారాయణస్వామి కేశగాల్ల శ్రీనివాసులు, ఉమ్మడి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆనంద్, ప్రభు కుమార్, కొట్టం జయలక్ష్మి, అనిల్, వెంకట శివకుమార్, విష్ణు, జనసేన నాయకులు దంపెట్ల శివ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య

పరిసరాలను పరిశీలిస్తున్న సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య

విశాలాంధ్ర-పరిగి : మండలంలోని కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలను సీమాట్ డైరెక్టర్, సమగ్ర శిక్షణ ఏఎస్‌పిడి మస్తానయ్య సందర్శించారు. పాఠశాలలోని డిజిటల్ లైబ్రరీ, తరగతి గదులు, గ్రంథాలయం, డైనింగ్ హాల్, పరిసరాల పరిసరాలను క్షుణ్ణంగా గమనించారు. విద్యా పరంగా పాఠశాల సాధిస్తున్న ప్రగతిని సమీక్షించి, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.మురళీధర్ బాబును, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే కాలంలో ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో ఇదే విధమైన ఫలితాలను కొనసాగించాలని పేర్కొన్నారు. అనంతరం పదవ తరగతిలో 590 మార్కులు సాధించిన విద్యార్థి మంజునాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల పేరు వింటేనే శరీరం పులకరించి పోతుందని, పాఠశాల పరిసరాలను పరిశీలించినప్పుడు తాను చదువుకున్న రోజులు గుర్తుకువచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ ఎంఈఓ గంగప్ప, హెడ్మాస్టర్స్ కృపా సత్య రాజ్, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, మే 2024

వైసీపీ ల్యాండ్ యాక్ట్ అమలైతే ప్రజల భూములన్నీ జగన్ చేతుల్లో బందీ

విశాలాంధ్ర-గోరంట్ల: వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్ట్ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని అప్పులు తెచ్చుకునేందుకు జగన్ రెడ్డి ఈ భూ చట్టం తీసుకొచ్చారని పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోరంట్ల మండలం బుదిలి గ్రామ పంచాయతీ, కగానపల్లి, గొల్లపల్లి, చిన్నరపల్లి, గంగాదేవి పల్లి, పాపిరెడ్డి పల్లి, బుదిలి ,తదితర గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సవితమ్మ కు స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బాణా సంచ కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్స వాల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్టివ్ వల్ల ప్రజల ఆస్తుల కు రక్షణ లేకుండా పోతోందని పేర్కొన్నారు. ఇలాంటి చట్టం వల్ల ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకునేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం మోసపూరిత చట్టాన్ని అమల్లోకి తీసుక రావడానికే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఇలాంటి మోసపూరిత చట్టాలను టిడిపి అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం ,రెండవ సంతకం ల్యాండ్ యాక్ట్ పై చేస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజలకు హామీ ఇచ్చినట్లు ఆమె గుర్తు చేశారు. ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఏటా 18000 ఆడబిడ్డ నిధి కింద జమ చేస్తామన్నారు. ఇంటింటికి ఉచిత మంచినీరు కుళాయిల ద్వారా అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా నన్ను హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో బాలాజీ బ్రహ్మచారి, కుమార్, రంగప్ప, ఈశ్వర్, రమేష్, నాగప్ప,వెంకటేష్, మునిరాజ్, పుల్లప్ప, ఆదినారాయణ, కుళ్లాయప్ప, శ్రీనివాసరెడ్డి, జి. కుళ్లాయప్ప, అనిల్ కుమార్ యాదవ్, గంగాధర్ రెడ్డి, వేణు, బుగనపల్లి అంజి, నాగభూపాల్ రెడ్డి, ఆదినారాయణ, హరీష్ శేషాద్రి, ఓబుళరెడ్డి, కేశవ్ రెడ్డి, చరణ్ నాయక్, ఆనంద్, ఖాదర్ బాషా. గోరంట్ల మండలం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీకి కోలుకోలేని దెబ్బ

విశాలాంధ్ర-కదిరి: టీడీపిలో ఎన్నో ఏళ్ల నుండి ఆ పార్టీని అంటి పెట్టుకొని ఉన్న సీనియర్ నాయకులు జగనన్న రాష్ట్రంలో నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై టిడిపిని వీడి 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషా ఆధ్వర్యంలో టిడిపి నేతలు శ్రీకాంత్ నాయుడు, కొమ్మినేని మధు వారి అనుచర వర్గం వైకాపాలో చేరారు. వారికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకొని పార్టీలో చేరినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ నాతో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. దోపిడీలు, వెన్నుపోట్లు కలిగిన టిడిపిని వదిలి న్యాయం, ధర్మం ఉన్న పార్టీలో చేరడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. రోజు రోజుకి ఆదరణ పెరుగుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చూసి నియోజకవర్గ టిడిపి నాయకులకు ఆందోళన మొదలైందని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి సీఎం జగనన్న రెండవసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బండారు మురళి, జగన్ యాదవ్, జంపాల నాగేంద్ర, జల్లా అంజి, పతి యాదవ్, జపాల పవన్, మహి యాదవ్, శివ నాయక్, పట్టణ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ పకడ్బందీగా జరగాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సాధారణ ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రిజిస్టర్లు సజావుగా నమోదు చేయాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ లైవ్ స్ట్రీమింగ్, ఎఫ్ఎస్టి వాహనాల లైవ్ స్ట్రీమింగ్, జిపిఎఫ్ ద్వారా వెహికల్ మూమెంట్ ట్రాకింగ్ ను నిరంతరం కొనసాగించాలన్నారు. రాత్రి సమయంలో లైవ్ స్ట్రీమింగ్ బాగా జరుగుతోందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్

విశాలాంధ్ర - హిందూపురం: టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు మద్దతుగా, జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కోటిపి చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కోటిపి లోను, హిందూపురం మునిసిపాలిటీ ఒకటవ వార్డ్ కొల్లకుంటలో ప్రచారం ప్రారంభించారు. టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, హిందూపురం పట్టణ, రూరల్ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, చక్రవర్తి, భాస్కర్, ప్రభు, విజయ్ జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన నిజాంవలి కాలనీ ముస్లీంలు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన పలువురు ముస్లింలు వైకాపా వీడి టిడిపి సొంత గూటికి చేరారు. శుక్రవారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు.అనంతరం కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి రానున్నది తెలుగుదేశం పార్టీ నేనని ధీమా వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరగాలన్న సంక్షేమ పథకాలు అన్నారు రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా రాజకీయ అనుభవజ్ఞుడు నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ నేటి నుండి సైనికుడిలా పని చేసి టిడిపి అధికారంలో రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు,ఆటో అలీ, షబ్బీర్, షబ్బు,మైను, షాబు, దాదు, పృథ్వి, బావ, మహమ్మద్ అలీ, మహబూబ్ బాషా,బేల్దార్ సుబహాన్, ఫయాజ్, రియాజ్, షరీఫ్, అమీర్ చేరారు. నిజాంవలి కాలనికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బలోపేతమవుతున్న తెలుగుదేశం పార్టీ



విశాలాంధ్ర - చిలమత్తూరురూరల్: మండల పరిధిలోని చాగలేరు పంచాయతీ వైసిపి సర్పంచ్ జయలలిత, జనార్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు తదితరులు శుక్రవారం ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర, టీడిపి కన్వీనర్ రంగారెడ్డి, నాగరాజు యాదవ్ శంకర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు దీంతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయినట్లుమండల ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇటీవల వైసిపి నుంచి పలువురు సీనియర్ నాయకులు ఎంట్రీ ఇవ్వడంతో టిడిపి కొత్త తరహాలో బలోపేతానికి మార్గం సుగమ మయింది అదేవిధంగా అప్పన్నపల్లి, చేనే పల్లి, మరవ కొత్తపల్లి, లాలేపల్లి, చిన్నన్న పల్లి, తదితర గ్రామాలలో ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి సత్యకుమార్‌పై నిప్పులు చేరిగిన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు మండల కేంద్రంలోని భారీ జన సందోహం మధ్య ఎన్నికల ప్రచార కార్యక్రమాన్నిరోడ్ షో ద్వారా నిర్వహించారు. అదేవిధంగా ఎన్టీఆర్ కూడలి సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన కూటమి అభ్యర్థి సత్యకుమార్ పై మీది ఏ కులమో అని అడిగా ఇంతవరకు సమాధానం లేదు నీకు దమ్ముంటే నేను మరాఠీని కాదు యాదవనని చూపించు నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా అని, ఈ కేతిరెడ్డిని ఎదుర్కోవడానికి జెండాలు కట్టుకొని వస్తున్నారు అని ఆయన సత్యకుమార్ పై నిప్పులు చెరిగారు. ఆయన మాట్లాడుతూ నేను మీ సేవకుడిని, మీ ఆశీస్సులతో గెలిచిన తర్వాత ముదిగుబ్బ మండలాన్ని మంచి అభివృద్ధి దిశగా తీర్చిదిద్దాను, మీకు సంక్షేమ పథకాలు నేరుగా మీ ఇంటి దగ్గరికి అందిస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అందుకని మీరు కూటమి అభ్యర్థి సత్య కుమార్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే మీరు సంక్షేమ పథకాల కోసం వారి ఇళ్ల దగ్గర కాపలా కాయాల్సి వస్తుంది, కావున ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే మీకు సంక్షేమ పథకాలు నేరుగా మీ ఇంటి దగ్గరికి వస్తాయి అని పేర్కొన్నారు, మీ బతుకులు బాగుపడాలంటే జగనన్నకు ఓటు వేయాలి మీరు మిగతా పార్టీ నాయకులు డబ్బులతో ప్రలోభాలు పెడితే వాటి ప్రలోభాలకు లొంగకుండా, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ కు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి ఈనెల 13వ తేదీన జరగబోయే ఓటింగ్ రోజున రెండు ఫ్యాన్ గుర్తులకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ఈ సందర్భంగా కార్యకర్తలనుప్రజలను కోరారు.

అభివృద్ధికి బాటలు వేసే టీడీపీని గెలిపిద్దాం

విశాలాంధ్ర-కదిరి: అభివృద్ధితోపాటు సంక్షేమానికి బాటలు వేసే టిడిపిని గెలిపించాలని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోద దేవి పేర్కొన్నారు.శుక్ర వారం ఆమె నిజాం వలి కాలనీ సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి రాగానే రైతుకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500, నిరుద్యోగ భృతి మూడు వేల రూపాయలు, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు అందించడమే గాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణ సౌకరం కల్పిస్తుందని తెలిపారు. 2024లో తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడం తథ్యమన్నారు. అభివృద్ధి లేని రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసి అభివృద్ధి పరిచే సత్తా ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయుడని ముఖ్యమంత్రిని చేసుకోవడం మన అందరి బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు.మే 13న జరిగే ఎలక్షన్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

వైసీపీకి తగిన గుణపాఠం చెప్పండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి పల్లె తనయుడు, పల్లె వెంకట కృష్ణ కిషోర్ తెలిపారు. మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ లతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. బీసీ మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందజేస్తామన్నారు. వైసీపీ నుండి టిడిపిలోకి 15 కుటుంబాలు ఆయన సమక్షంలో చేరారు. దేమాసి, పెద్దన్న, రామంజి, చంద్ర, నాగులప్ప, నాగేంద్ర, కేసప్ప వీరితో పాటు మిగతా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, తలమర్ల సర్పంచ్ భర్త కమ్మన్న, బైరాపురం సర్పంచ్ రవికుమార్, నాయకులు బాలప్ప, వంశీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్‌ను కలిసిన టీడీపీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముస్లింల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ హాజరయ్యారు. అయనను పెనుగొండ నియోజకవర్గం టీడీపీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి కె ఫిరోజ్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమములో మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ మాట్లాడుతు వైసిపి ప్రభుత్వ హయాం లో ముస్లింలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని, అనేక పథకాలను వైసీపీ అధికారంలోకి వచ్చాక నిలిపివేసింది అన్నారు. ముస్లిం యువతులు పెళ్లి చేసుకుంటే దుల్హాన్ పథకం కింద రూ.లక్ష ఇస్తాను అని చెప్పి మూడున్నర ఏళ్ల తర్వాత అనేక ఆంక్షలు పెట్టి ఇప్పుడు ఇస్తున్నారని, ఆంక్షల వల్ల నిజమైన లబ్దిదారులు లబ్ది పొందలేకపోతున్నారన్నారు. మైనారిటీ సీనియర్ నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాపై ఆరోపణలు చేయడం తగదు..



విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చిన్నపరెడ్డిపల్లి గ్రామంలో మా పిత్రార్జితం ఆస్తి ఉంది ఒక సర్వే నెంబర్ 786-2 వ లెటర్‌లో ఎకరం ఉన్నది మొత్తం ఆస్తి 786 సర్వే నెంబర్లు 4 ఎకరాల 80 సెంట్లు ఉండగా అందులో రెండో లెటర్ నందు 1979 లో భూసేకరణ చట్టం కింద పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకొని పిల్లలను నిరుపేదలకు 20 మందికి ఇంటి పట్టాల మంజూరు చేసింది అందులో ఇంటి పట్టాలు మంజూరైన భూమి 786-2 నా గుర్తించారు మిగతా భూమి 786-1 వ లెటర్ గా గుర్తించారు మా అనుభవంలో ఉన్న భూమిని సరోజమ్మ అనే వ్యక్తులకు భూమి అమ్మానని అందులో ఈ వీర చిన్నప్పటి వ్యక్తికి ఎటువంటి సంబంధం లేదని అతని అనుభవంలో ఉన్న భూమిని మేమేమి తీసుకోలేదని కావున మా మీద లేనిపోని ఆరోపణలు చేయడం తగదని అమ్మవారి పల్లికి చెందిన వెంకటరెడ్డి తనకున్న హక్కు పత్రాలను చూపిస్తూ ఆరోపణలు చేయడం తగదని మా పెద్దలు సంపాదించిన ఆస్తి ఒకటవ లెటర్ లో ఉన్నందున వాటి ఆ మ్ముకోవడానికి మాకు సర్వహక్కులు ఉన్నాయని వెంకటరెడ్డి తెలిపారు.

టీడీపీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోని సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో ఎనుముల గోవర్ధన్ రెడ్డి దంపతులు, వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పచ్చ కండువాలు కప్పి పల్లె పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి జరుగుతుందని నమ్మి తెదేపాలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు డీన్ మూర్తి, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్ తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర - పెనుకొండ: పెనుకొండ జూనియర్ సివిల్ జడ్జి బొజ్జప్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయన చాంబర్లో మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా అద్దంకి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. స్థానిక కోర్టులో కేసుల గురించి చర్చించారు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ న్యాయం కోరి కోర్టుకు వచ్చే వారికి సత్వరం న్యాయం చేయడానికి కృషి చేద్దామని ఆయన తెలిపారు. న్యాయవాదులు అశ్వత్ నారాయణ, శ్రీనివాసులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు , రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు, జావిద్ ,నాగిరెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించండి : లక్ష్మీపార్వతి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ కార్యాలయంలో, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లక్ష్మీపార్వతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, జగనన్న రైతులకు, అవ్వ, తాతలకు, అక్క చెల్లెమ్మలకు ప్రభుత్వం ద్వారా పథకాలు అందిస్తున్నారని, అనేక కేసుల్లో బాలకృష్ణ అటెంటు మర్డర్ కేసులుంటే, తానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి దగ్గరికి వెళ్లి, అన్నా మా అబ్బాయి వదిలిపెట్టు అని కోరానన్నారు. బాలకృష్ణను కచ్చితంగా ఓడించండి. వైసీపీ పార్టీ ఎమ్మెల్యేగా దీపికను, ఎంపీగా శాంతమ్మను గెలిపించాలని వారు మీడియా సమావేశం ద్వారా కోరారు. వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సురేష్ బాబుకు పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: రాయలసీమ యూనివర్సిటీలో ఆచార్య జీటీ నాయుడు ఆధ్వర్యంలో ఏ. సురేష్ బాబు ప్రమాదకర గ్యాస్ సెన్సింగ్ ఐఓటిపై పరిశోధన చేసినందుకు పీహెచ్డీ ప్రధానం చేశారు. విపత్కర పరిస్థితులలో గ్యాస్ నియంత్రణ చేపట్టే మార్గ అన్వేషణను చేశారు. పీహెచ్‌డీ రావడం పట్ల అనంతలక్ష్మి ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డా.చక్రధర్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

నేడు అగళి మండలంలో టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అగళి : మండలంలోని పలు పంచాయతీల్లో శుక్రవారం మడకశిర తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎంఎస్ రాజు గెలుపుకు ఎన్నికలు ప్రచారం నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి తెలిపారు. మడకశిర నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి, జడ్పీటీసీ ఉమేష్, మండల కన్వీనర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8:00 గంటల నుండి అగళి పంచాయతీలో ఎంఎం పాళ్యం, మూత్రయ స్వామితో పాటు, దత్తత్రాయ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపించి అక్కడి నుంచి ప్రచారం ప్రారంభించి ఎంఎం పాళ్యం, అగళి, రామాపురం వరకు ప్రచారం ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి అభ్యర్థి అయిన ఎంఎస్ రాజు సతీమణి ఉమాదేవి వస్తారని, అగళి మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం, యల్లనూరు మండలం, గొడ్డుమర్రి, లచ్చుంపల్లె, తిమ్మంపల్లి గ్రామాల్లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల గుర్తు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన,పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పెన్షనర్లు టీడీపీకి మద్దతు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆయన సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉన్న తెలుగు దేశం పార్టీ, జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి ని గెలిపించి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించండి అనే పిలుపుతో అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు అయిన పూర్ణచంద్రరావు మాట్లాడుతు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను పెన్షనును సామాన్య ప్రజానీకాన్ని నడ్డి విరిసిన ప్రభుత్వాన్ని నమ్మొద్దని ఆల్ ఇండియా పెనసర్స అస్సోసియేసన్ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్‌జీవో సంఘం మాజీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు , గురవయ్య ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు,, విజ్ఞమ్ చౌదరి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ యన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు, నరసయ్య , అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షుడు, జయప్ప ,సుబ్బారెడ్డి ప్రభజన్ , శ్రీరాములు, తదితర ఫింఛన్ దారుల నాయకుల సమక్షంలో బి.కె. పార్థసారథి , తెలుగు దేశం పార్టీ హిందుపురం పార్లమెంటు అభ్యర్థి మరియుసవితమ్మను వారి భర్త శ్రీ వెంకటేశ్వర తెలుగు దేశం పార్టీ పెనుగొండ అసెంబ్లీ అభ్యర్థి ద్వారా కరపత్రాలు విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ కరపత్రం ద్వారా ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తెలుగు దేశం జనసేన భారతీయ జనతా పార్టీలతో కూడిన కూటమి బలపరచాలని నిర్ణయించారు. మాట్లాడుతూ ఒకటో తేదీన పెన్షన్ రాక టెన్షన్ పడుతూ పదో తేదీ నుండి 20వ తేదీ వరకు ఎదురు చూస్తున్న పెన్షనర్లను ఈ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించవలసిన పి ఆర్ సి, డి ఏ లు జీపిఎఫ్ మెడికల్ బిల్లులు ఇవ్వకుండా ఉన్న మొత్తం బకాయిలు 30 వేల కోట్ల రూపాయలు ఉన్నాయని అన్నారు. 12.50 లక్షల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీలకు 2.5 కోట్ల రూపాయలు ఇచ్చానని తనే చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మిగిలిన 10 లక్షల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడు పై రెండు లక్షలు అప్పు తెచ్చి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు పట్టం కట్టేరని ఎద్దేవ చేశారు పరిశ్రమల రాక యువత ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు రాష్ట్రంలో పరిశ్రమల లేక ఉపాధి అవకాశాలు లేక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లారని అన్నారు సామాన్యులకు అధిక ధరలు పెంచి నడ్డి విరిసిన ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంటు స్థానాలు టిడిపి బిజెపి జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు గురవయ్య మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ను చట్టబద్ధత కల్పించి ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అయితే ఆ నిధులను జగన్మోహన్ రెడ్డి మళ్లించి దళితులను వంచించారని అన్నారు అంబేద్కర్ విదేశీ విద్యను నిధులు పెంచుతున్నామని చెప్పి దళిత విద్యార్థులను వంచించారని అన్నారు. దళితులకు అందవలసిన 27 సంక్షేమ పథకాలను చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డిని దళితులంతా ఓడించి వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు.